


# విషయసూచిక


| | | పేజి సంఖ్య |
|---|---|---|
| 1. | ముందు మాట | i |
| 2. | భూమిక | 1 |
| 3. | ఉపోద్ఘాతం | 4 |
| 4. | వాతావరణ పరివర్తన – అర్థం మరియు నిర్వచనం | 7 |
| 5. | వాతావరణ పరివర్తనకు కారణాలు | 16 |
| 6. | ప్రపంచవ్యాప్తంగా ఉద్గారాల (ఎమిషన్స్) వ్యాప్తి | 27 |
| 7. | వాతావరణ పరివర్తన యొక్క దుష్ప్రభావాలు | 31 |
| 8. | భారతదేశంలో వాతావరణ పరిస్థితులు | 41 |
| 9. | వాతావరణ పరివర్తన – మన ప్రభుత్వ విధానాలు | 53 |
| 10. | దేశంలో వాతావరణ పరివర్తన ప్రభావాలు | 72 |
| 11. | ప్రపంచవ్యాప్త చర్చ మరియు చరిత్ర | 88 |
| 12. | వాతావరణ పరివర్తన – ప్రపంచ రాజకీయాలు | 99 |
| 13. | అసమానతలు మరియు నైతిక విలువల దృష్టికోణం | 112 |
| 14. | ప్రత్యామ్నాయ ఇంధన వనరులు | 123 |
| 15. | ప్రత్యామ్నాయాల అభివృద్ధిలో ఐనెక్ (లయ) కృషి | 131 |
| 16. | ప్రజామోద పరిష్కారాలు | 139 |
| 17. | భారతదేశం ఒక ఆదర్శవంతమైన దారి చూపగలదా! | 152 |
| 18. | కొసమెరుపు | 159 |

# ముందుమాట

'లయ' లో సుమారు రెండు దశాబ్దాల క్రితమే వాతావరణ పరివర్తన (climate change), దాని పర్యవసానాల గురించి మాట్లాడుతున్నప్పుడు, ఈ సమస్య యింత real గా, concrete గా ఆ రోజుల్లో మాకు అనిపించలేదు. అంతేకాదు, ఆ చర్చల్లో నేను కొంత ద్వైధీభావం అనుభవించిన మాట వాస్తవం. కాని, ఆ తరువాత కాలంలో scientific evidence, అట్టడుగు వర్గాల ప్రజల అనుభవాలని INECC (Indian Network on Ethics and Climate Change) అధ్వర్యంలో క్రోడీకరించిన లయ ప్రయత్నాలు – యీ పెనువిపత్తు స్వరూపాన్ని, పర్యవసానాల్ని స్పష్టంగా అర్ధం చేసుకోవడానికి ఉపయోగపడ్డాయి. నేడు యీ సమస్య మనందరి జీవితాలలో అనేక పార్శ్వాలను స్పృశిస్తున్న మాట వాస్తవం.

ఐతే, శాస్త్రీయ రంగంలో యిప్పటికీ యీ వాతావరణ పరివర్తన యొక్క నిజానిజాలను శంకించే వర్గం లేకపోలేదు. వారి వుద్దేశ్యంలో యీ గోలంతా ఏదో కొందరు పెట్టుబడిదారులు తమ వుత్పత్తులకు ప్రచారం కల్పించుకుని, తద్వారా తమ వ్యాపారావకాశాల్ని విస్తృత పరచుకోవడానికి చేసే ప్రయత్నాలలో ఒక భాగం. వీరి వాదనంతా – యీ భూ ఉష్ణోగ్రతలో మార్పులు, వరదలూ, ఉప్పెనలూ–వసుధ చరిత్రలో ఇంతకుముందూ తారసపడ్డాయనీ, ఇందులో ప్రత్యేకంగా భయపడాల్సిన అంశమేమీ లేదనీ. అటువంటి వితండవాదులు మనమధ్యా లేకపోలేదు. వారికి మల్లిక్ పుస్తకం "మండుతున్న భూగోళం – సమస్యల వలయంలో వాతావరణం" సరైన జవాబు.

నిజానికి, ప్రపంచం మొత్తం మీద ప్రజల చేదు అనుభవాలు, మారుతున్న వాతావరణ పరిస్థితుల గురించి బాధితుల వాంగ్మూలాలే యీ సమస్య తీవ్రతకి గట్టి రుజువులు. పాకిస్తాన్, చైనాల్లో వరదలు, దక్షిణాఫ్రికాలో సాగుతున్న ఎడారీకరణ (dessertification), అమెరికాలో పెను ఉప్పెనలు, కరుగుతున్న ధృవప్రాంతాలు, పెరుగుతున్న సముద్రమట్టం – యివన్నీ ఈ శతాబ్దిలో మానవజాతి ఎదుర్కొంటోన్న చేదు అనుభవాలు. ఐతే, ప్రజల్ని వాతావరణ పరివర్తన పర్యవసానాల గురించి educate చేయటానికి – అట్టడుగున వ్యవసాయం, అడవులు, చేపలవేట వంటి ప్రధాన రంగాలలో మారుతున్న పరిస్థితులు, కరిగిపోతున్న జీవనోపాధులు, రోజువారి సమస్యలకీ వాతావరణంలో వస్తున్న మార్పులకీ మధ్య వున్న సంబంధం వివరించే ప్రయత్నం జరగాలి. అప్పుడే ప్రజలు చైతన్యవంతులై ప్రయత్నోన్ముఖులౌతారు. మల్లిక్ పుస్తకం ఇటువంటి ఉదాహరణలతోనే ప్రారంభమై, యీ సంబంధాన్ని చివరి వరకూ సోదాహరణంగా వివరిస్తూ స్పష్టంగా మన కళ్ళ ముందు వుంచుతుంది.

ఈ పుస్తకం యొక్క మరొక ప్రత్యేకత – వాతావరణ పరివర్తనకీ – అభివృద్ధి మరియు ప్రపంచ రాజ్యాల మధ్య అసమానతలకీ మధ్యవున్న సంబంధం వివరించటమే కాదు, వాటిని విమర్శనాత్మకంగా చర్చించటం. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రగతికీ, వాతావరణ పరివర్తనకీ వున్న సంబంధం, అమెరికా, ఫ్రాన్స్ వంటి



అగ్రరాజ్యాల పెత్తనం, నైతిక విలువల ప్రాధాన్యం, Carbon trading పేరున జరుగుతున్న రాజకీయాలు – యివన్నీ చర్చించడం ద్వారా, యీ పుస్తకం, సమస్య యొక్క 'Big Picture'ని మన ముందుంచుతుంది. అంతేకాదు, దేశంలో యీ సమస్య వల్ల ప్రభావితులౌతున్న అట్టడుగు వర్గాలు – అంటే ఆదివాసులు, మత్స్యకారులు, వ్యవసాయదారులు, ఆ వర్గాలకి చెందిన స్త్రీల పరిస్థితిని విశ్లేషించి యీ big picture లో వారి వివరాలకి తగినంత ప్రాధాన్యత యివ్వడం జరిగింది.

చివరిగా, 'ప్రత్యామ్నాయాల అభివృద్ధిలో INECC (లయ) కృషి' మరియు 'ప్రజామోద పరిష్కారాలు' అనే శీర్షికల్లో స్వచ్ఛంద రంగంలో, ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో చేపడుతున్న మరియు చేపట్టగలిగే అనేక ప్రత్యామ్నాయాల గురించి చర్చ చాలా informative.

'క్షమయా ధరిత్రీ' అని భూమాతని క్షమకి మారుపేరుగా చెప్పుకున్నా, భూగోళంపై వాతావరణ పరివర్తనా ప్రభావం, అందులో మానవ ప్రేరేపిత కారణాల పాత్ర, తీవ్రతను బట్టి మనం తాడు తెగేంత వరకూ లాగి పుడమితల్లి సహనాన్ని పరీక్షిస్తున్నామనిపిస్తోంది.

మల్లిక్ మాటల్లో 'ఈ తరం జీవించాలి, భవిష్యత్తులో భూమిపై ఈ మానవాళితో పాటు సమస్త జీవరాశి మనుగడ సాగించాలంటే, తమ వారసుల కోసం కోట్లు కూడాబెట్టేవారు ఆ తపనమాని పర్యావరణ పరిరక్షణకు, వాతావరణం వేడెక్కకుండా వుండేందుకు, ఓజోన్ పొర బలంగా వుండి, అతినీలలోహిత కిరణాలు భూమిని తాకకుండా చేసేందుకు, భూగర్భంలో జలవనరులు పుష్కలంగా వుండేందుకు, మంచుకొండలు కరగకుండా వుండేందుకు తద్వారా భూగోళంపై అనువైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేయాలి'.

'ఇందుకు భారమంతా ప్రభుత్వం మీద, సేవాసంస్థలు లేక శాస్త్రవేత్తలపైన వేసి ధీమాగా కూర్చోవడమో, వారిని నిందించడమో కాకుండా, ఈ భూగోళంపై ఒక బాధ్యతగల వ్యక్తిగా, బాధితునిగా, ప్రతివ్యక్తి సమస్య పరిష్కారానికి ఏదో ఒక స్థాయిలో కృషి చేసినప్పుడే మనం బ్రతికి భవిష్యత్ తరాలకు ఈ భూమిపై ఇంత చోటు మిగల్చగలుగుతాము.'

ఈ రచన ప్రయోజనం గురించి చెప్పేందుకు యింతకన్నా వేరేమాటలు అవసరం లేదు. అటువంటి పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాలకు యీ పుస్తకం తప్పక చేయూతనివ్వగలగదనే ధీమాతో...

**దేవీ ప్రసాద్**

సూరత్

30 అక్టోబర్ 2011

ఆంధ్ర విశ్వ కళా పరిషత్తులోని, 'సంఘ సంక్షేమ కృషి శాఖ'కు ఒకప్పటి విభాగాధిపతి, ప్రస్తుతం సెంటర్ ఫర్ సోషల్ స్టడీస్ (సూరత్)కు కార్యదర్శి మరియు 'లయ' పాలక మండలి అధ్యక్షులు